

# అరుణాచల అష్టకం

మరియు

# సద్గురు శ్రీ నాన్నగారి సూక్తులు





హరిః ఓం హరిః ఓం

ఓం
నమః శివాయ



ఓం
నమః శివాయ
నమః శివాయ నమః శివాయ నమః శివాయ
ఓం
నమః శివాయ



అంకితం

దివంగతులైన నా అన్న గారు పూజ్యశ్రీ

**గొట్టుముక్కల వెంకట నరసింహరాజు గారికి**

భక్తి వినమ్ర భావాలతో ఈ పుస్తకం అంకితం గావింపబడినది.

జననం 24-10-1919 (పాడ్యమి)

మరణం 5-9-2003 (దశమి)

**గొట్టుముక్కల రామకృష్ణంరాజు**

భీమవరం

గురు బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవేనమః

శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే
సహస్ర నామ తత్తుల్యం రామనామ వరాననే

హరే రామ ! హరే రామ ! రామ రామ హరే ! హరే !
హరే కృష్ణ ! హరేకృష్ణ ! కృష్ణ కృష్ణ హరే ! హరే !

**గాయత్రి మంత్రము**

ఓం భూర్భువస్సువః తత్స వితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహీః ధియో యోనః ప్రచోదయాత్॥

## విషయ సూచిక


1. భగవంతులు మరియు అవతారపురుషులు 4

2. దైవ ప్రార్థన 16

3. అరుణాచల అష్టకం 18

4. సద్గురు శ్రీనాన్నగారి సూక్తులు 26



సేకరణ

**గొట్టుముక్కల రామకృష్ణంరాజు**

భీమవరం.



ముద్రణ

ఆగష్టు - 2006

ఓం గం గం గణపతియే నమః

ఓం గం గం గణేశాయ నమః



శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్న వదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోప శాంతయే॥



**శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడు**

షడాననం కుంకుమ రక్తవర్ణం
మహామతిం దివ్య మయూర వాహనం
రుద్రస్యసూనం సురసైన్యనాథం
గుహం సదాహం శరణం ప్రపద్యే॥

అభయ స్థితి కలుగజేయి తండ్రీ
మనస్సు నశింపజేయి తండ్రీ
ఆత్మ జ్ఞానము కలుగజేయి తండ్రీ
నీలో ఐక్యముచేసుకో తండ్రీ



**శ్రీరామ చంద్రమూర్తి**

త్రేతాయుగములో అయోధ్య నగరమున దశరథ మహారాజు, కౌసల్యలకు శ్రీరాముడు జన్మించెను. ధర్మమును ప్రతిష్ఠించుటకును, అధర్మమును నిర్మూలించుటకు విష్ణువు భూమిపై అవతరించెను. ఆయన అవతరన కారణము రాక్షసబాధ నుండి హిందూదేశమును రక్షించుట, మహర్షుల తపస్సులను కాచుట, ఆదర్శరాజ్యవిధానమును ప్రదర్శించుట. జనక మహారాజు తన ప్రియతమ పుత్రిక అతిలోక లావణ్యవతియు అయిన సీతాదేవిని శ్రీరామునికిచ్చి వివాహముచేసెను.

శ్రీరామ రామ రామేతి
రమే రామే మనోరమే
సహస్రనామ తతుల్యం
రామనామ వరాననే

ఓం

నమో: భగవతే వాసుదేవాయ



**శ్రీకృష్ణ పరమాత్ముడు**

పూర్ణావతారము క్షత్రియుడు, ద్వారకయుగములో దేవకివసుదేవులకు నందనుడు శ్రీ కృష్ణుని బాల్యము అద్భుత లీలలతో నిండినది. ఒకనాడు శ్రీకృష్ణుడు ఆట ధోరణిలో కొంత మట్టిని నోట చేసినా దానిని తుడిచివేయుటకు అమ్మ యశోద బాలుని నోటిని తెఱపించి చూడగా అందు ఆమెకు చరాచర విశ్వమంతయును కనకై బ్రూనుపాటును కనిపించెను. కురుక్షేత్రయుద్ధము ప్రారంభించినప్పుడు అర్జునకు గీతా శాస్త్రమునుపదేశించెను. శ్రీకృష్ణుడు ద్వాపరయుగంలోనే ఎన్నోవేలమందికి ఆత్మజ్ఞానంకోసం ప్రయత్నించేవాడు.

నీవే తల్లివి దండ్రవి,
నీవే నాతోడు నీడ నీవే సఖుడా,
నీవే గురుడవు దైవము,
నీవే నాపతియు, గతియు నిజముగ కృష్ణా.

ఓం శ్రీ ఆంజనేయస్వామినే నమః

ఓం హనుమ శ్రీ హనుమ

జయ జయ హనుమా !



ప్రార్థన : అంజని తనయా! ఆంజనేయా!

దయగనుమా మము దయామయా!

## దండకము

శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం

ప్రభాదివ్యకాయం ప్రకీర్తి ప్రదాయం

భజే వాయుపుత్రం భజే వాల గాత్రం

భజేహం పవిత్రం భజేసూర్యమిత్రం

భజే రుద్రరూపం భజే బ్రహ్మతేజం

భజేహం, భజేహం, భజేహం.

ఓం సాయి శ్రీసాయి


జయ జయ సాయి



**షిరిడి సాయిబాబా**

షిర్డి సాయిబాబా సర్వదేవతాస్వరూపుడు ఆయన కొంతమందికి రాముడుగా కొంతమందికి దత్తాత్రేయుడుగా దర్శనమిచ్చారు. సద్గురు శ్రీనాన్నగారికి ఆంజనేయ స్వామిగా దర్శనమిచ్చారు.

ఓం శ్రీ గురుదత్త, జయ గురుదత్త



శ్రీ గణపతి సచ్చిదానంద

ఓం

శ్రీ గణేశాయ నమః

శ్రీ సరస్వత్యై నమః

శ్రీ పాదవల్లభ నరసింహ సరస్వతీ

శ్రీ గురు దత్తాత్రేయాయ నమః

ఓం నమో భగవతే శ్రీ రమణాయ




**భగవాన్ శ్రీ రమణ మహర్షి**

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడు (కుమారస్వామి) అవతారమే భగవాన్ శ్రీ రమణమహర్షి, శ్రీరమణమహర్షి గారికి పదహారు సం॥ వయస్సులోనే ఆత్మజ్ఞానం కలిగినది. తరువాత అరుణాచలం చేరి అక్కడకు వచ్చే వినయము, భక్తి, ఆప్యాయత గలవారికి జ్ఞానము కలిగేటట్లు అనుభవం కలిగించేవారు.

30-12-1879 - 14-4-1950

హేభగవాన్, జయ భగవాన్,
ప్రియ భగవాన్, ప్రభు భగవాన్
రమణ సద్గురు, రమణ సద్గురు
రమణ సద్గురు రాయనే



గౌతమ బుద్ధుడు (బుద్ధావతారము)

కపిలవస్తు సమీపమున గల లుంబినీ వనమున శుద్ధోధన మహారాజుకు మాయాదేవికి పుత్రుడుగా బుద్ధభగవానుడు జన్మించెను. సిద్ధార్ధుడని నామకరణం గావించిరి. ఈ శిశువు ప్రపంచమునంతను ముక్తిని తీసుకొనిరాగలడని దివ్య సంకేతములు తెలుపుచున్నవనియు, రోగులు, ముసలివారు, మృతులు ఇతని కంటబడిన ఈ శిశువు సన్యసించవచ్చు ననియు ఒక బ్రాహ్మణ ఋషి చెప్పెను. బుద్ధుడు ప్రసన్నాత్ముడు ఆయనను చూసి దర్శనమాత్రముచేతనే అనేక మంది నిర్వాణసుఖాన్ని పొందారు. అది జ్ఞానం యొక్క వైభవం.

బుద్ధం శరణం గచ్ఛామి - బ్రహ్మజ్ఞానం పొందినవాడివి శరణువేడుకో

సంఘం శరణం గచ్ఛామి - సదాచారంఉన్నవాడివి వివేక వంతులనీ, నీకంటే చైతన్యస్థాయి ఉన్నవాడిని శరణం వేడుకో.

ధర్మం శరణం గచ్ఛామి - భగవంతుడు చెప్పిన మాటలను శరణువేడుకో మహాజ్ఞాని చెప్పిన మాటలను శరణువేడుకో ఎందుచేత అంటే ఆమాటలు నిన్ను ఉద్ధరిస్తాయి. జడత్వంలో నుండి చైతన్యం లోనికి నిన్ను నడిపిస్తాయి.



**ఆది శంకరాచార్యులు**

కేరళ రాష్ట్రము నందు కాలడి గ్రామమున క్రీ॥శ॥ 788 న శివగురువు ఆర్యాంబ అనేదంపతులకు జన్మించెను. నర్మదానది తీరమున ఓంకారనాథ పుణ్యతీర్థమున నున్న గోవింద భగత్పాదులు తనగురువని కనుగొని పరమ సత్యమును అన్ని విధములుగ తెలుసుకొనుచు ప్రజ్ఞానిధియై వినీతమతియై గురు సాన్నిధ్యముననే నివసించెను. భారతదేశపు నాలుగు దిక్కుల యందును నాలుగు ముఖ్య స్థానములను స్థాపించెను. దక్షిణ దేశమున శృంగేరి కొండలపై శృంగేరి మఠమును పశ్చిమమున ద్వారకయందు శారదా మఠమును ఉత్తరదిశయందు బదరికాశ్రమమున జ్యోతిర్మఠమును తూర్పున పూరియందు గోవర్ధన మఠమును వానివాని యాధిపత్యమున సన్యాసుల, సంసారుల ఆధ్యాత్మికాభివృద్ధికై పాటుపడుటకు తన నలుగురు శిష్యులను మఠాధిపతులుగా నియమించెను. గణపతి, శివుడు, నారాయణుడు, సూర్యుడు, శక్తి అను పంచదేవతల ఆరాధనను సంస్కరించి పునః ప్రతిష్ఠచేసి వేదాంతశాస్త్రమున విగ్రహారాధనకూడా స్థానము కలదని ప్రదర్శించెను. ముప్పది రెండేండ్ల వయస్సున హిమాలయములలో కేదారనాథ్ పుణ్యక్షేత్రమున శ్రీ శంకరులు శరీర త్యాగము చేసెను. (క్రీ॥శ॥ 820సం॥).

ఓం

నమో భతవతే శ్రీ వేంకటేశాయ

శ్రీవేంకటేశా! గోవిందా ! శ్రీనివాసా గోవిందా !



**శ్రీ వేంకటేశ్వర స్వామి**

## అభయ స్థితి, భక్తి మరియు నీతి పరులు

1. సాగిరాజు రామకృష్ణంరాజు — అర్ధవరం
   సాధనాపరులు - ప్రస్తుతం భీమవరం
2. కనుమూరి సత్యనారాయణ రాజు — అయిభీమవరం, తాడినాడ
   ప్రస్తుతం ఆకివీడు
3. ముదునూరి శివ సూర్యనారాయణరాజు — భీమవరం
   ప్రస్తుతం విశాఖపట్నం
4. పొత్తూరి కొండరాజు — పోడూరు
   ప్రస్తుతం భీమవరం
5. మంతెన పుల్లంరాజు — భీమవరం
6. సాగి రామరాజు — రాయలం

## దైవప్రార్థన



కరుణామూర్తియగు సర్వేశ్వరా! మా చిత్తము సర్వ కాల సర్వావస్థలయందును నీపాదారవిందములందు లగ్నమై అచంచలమైన భక్తితో కూడియుండునట్లు అనుగ్రహింపుము

పరమదయానిధీ ప్రాతఃకాలమున నిద్రనుండి లేచినది మొదలు మరల పరుండువరకును మనో వాక్కాయములచే మావలన ఎవరికిని అపకారము కలుగకుండునట్లును, ఉపకారము చేయులాగునను సద్బుద్ధిని దయచేయుము.

సచ్చిదానందమూర్తీ నిర్మలాత్మా మా యంతఃకరణమునందు ఎన్నడును ఏవిధమైన దుష్టసంకల్పముగాని, విషయవాసనగాని, అజ్ఞానవృత్తిగాని జొరబడకుండునట్లు దయతో అనుగ్రహింపుము.

వేదాంతవేద్యా అభయస్వరుపా మా యందు భక్తి, జ్ఞాన, వైరాగ్య బీజము లంకురించి శీఘ్రముగ ప్రవృద్ధములగునట్లు ఆశీర్వదింపుము, మఱియు ఈ జన్మమునందే కడదేరి నీసాన్నిధ్యమున కేతెంచుటకు వలసిన శక్తిసామర్థ్యములను కరుణతో నొసంగుము.

దేవా నీవు భక్తవత్సలుడవు దీనులపాలిటి కల్పవృక్షమవు నీవుతప్ప నాకు ఇంకెవరు దిక్కు నిన్ను ఆశ్రయించితిని. అసత్తునుండి సత్తునకు గొనిపొమ్ము తమస్సు నుండి జ్యోతిలోనికి తీసికొనిపొమ్ము మృత్యువు నుండి అమృతత్వమును పొందింపజేయుము ఇదే మా వినతి అనుగ్రహింపుము. నీదరి జేర్చుకొనుము.

పాహిమాం: పాహిమాం: పాహిమా: పాహి ॥
ఓం తత్ సత్.

(ఈ ప్రార్థనను ఎవరు ప్రతిదినము నియమము తప్పక ఉదయము నిద్రలేచునపుడును, రాత్రి పరుండబోవునపుడును మనఃస్ఫూర్తిగా పఠించుదురో, అట్టివారికి జీవితమునందేలాటి దోషములున్ను కలుగకుండుటయేగాక సర్వేశ్వరుని యొక్క అనుగ్రహమున్నకున్న వారు పాత్రులు కాగలరు.)

## అరుణాచల అష్టకం

### 1

ఓ అరుణాచలా, నీ లీలలు అద్భుతాలు నామరూపరహితుడవైన నీవు జీవుల అజ్ఞానాన్ని పొగొట్టటానికి ఇక్కడ (అచల) గిరి రూపంతో దర్శనమిస్తున్నావు. నీ ఇంద్రజాలాన్ని ఎవరు తెలుసుకోగలరు? నా పసితనం నుండి నా హృదయాంతరాళంలో అరుణాచలం అంటే భగవంతుడు, ముక్తి ప్రదాత అను భావం స్ఫురించింది. అంతేగాని నీవు తిరువణ్ణామలైలో కొండ రూపంలో వున్నావని అనుకోలేదు. అరుణాచలం అంటే తిరువణ్ణామలైలో వున్న కొండ అని ఒకరు అన్నారు. అప్పడు నాకు అర్థంకాలేదు. నీ అనుగ్రహాస్త్రం నన్ను వశపర్చుకొని చంచలమైన నా మనస్సును అచలంచేసి బలవంతంగా ఇక్కడకు ఈడ్చుకు వచ్చిన ముహూర్తంలో అనుభవ పూర్వకంగా గ్రహించాను. అచలుడ (నిశ్చలాత్మ) వైన నీవు ఇక్కడ అచలగిరి రూపంతో నిలిచావని.

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

అరుణాచల మనుచు స్మరించువారల
అహము నిర్మూలింతు వరుణాచలా.

కాంత మినుమును వలె గనిసివిడువకనన్
కలసి నాతోనుండు మరుణాచలా

## 2

అరుణాచలా! చూచేవాడు (మిధ్యానేను) ఎవడని హృదయంలోకి చూచాను. (అహం మూలాన్వేషణ) అద్భుతం! చూచేవాడు మిథ్యా (నేను) తల్ల కిందులుగా పడిపోవటాన్ని ఈ మిథ్యా నేనుకు ఆధారంగా వున్న సత్యాత్మ (నిజమైన నేను)ను చూచాను. అప్పడు చూచే వాడులేడు. ఇక చూచాననీ, చూడలేదనీ, చెప్పటానికి ఎవరున్నారు? అహంకారం పడిపోయింది గదా! మాటకు మనస్సుకు అందని ఈ అనుభవాన్ని చెప్పటం ఎవరికి సాధ్యం? అందుకే నీవు యుగాలనాడు దక్షిణామూర్తి రూపంతో మౌనంగా ఈ సత్యాన్ని ప్రకటించావు. ఇప్పడు తిరిగి ఆ మహా సత్యాన్ని మౌన భాషలో తెలియజేయుటానికి భూమి, ఆకాశం నిండి కొండ రూపంగా నిలిచి వెలుగు తున్నావు.

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

గిరి రూపమైనట్టి కరుణాసముద్రమా
కృపచేసి నన్నేలు మరుణాచలా

గౌతమ పూజిత కరుణా ఘన నగమా
కడగంట యేలుమా అరుణాచలా

## 3

ఓ అరుణాచలా! నిన్ను రూపవంతునిగా భావించి సమీపిస్తే భూమిమీద కొండగా నిలచి దర్శనమిస్తున్నావు. నీవు రూపాతీతుడవని భావించి మనస్సుతో పట్టుకోవాలని చూస్తే నీవు చిక్కటం లేదు. ఇది అంతటా నిండివున్న ఆకాశాన్ని పట్టుకోవటానికి భూప్రదక్షిణ చేసినట్లుగా వుంటుంది. ఇక ఒక్కటే ఉపాయం వుంది. మనోవాంచల్యాన్ని అపి, ఏ వృత్తులు లేకుండా చేసి నీపై పూర్ణంగా దృష్టి నిలపాలి. ఆక్షణంలో పంచదార బొమ్మ సముద్రంలో కలసిపోయినట్లు నావ్యక్తిత్వాన్ని కోల్పోయి, నీలో కలసిపోతున్నాను. ఇక ఎవరు నేను? నా అసలు స్వరూపం అనుభవమౌతోంది. నీవు తప్ప నేను ఎక్కడున్నాను? ఆకాశాన్ని అధిగమించి జ్వలిస్తున్న ఓ అరుణాచలా నీవే నేనుగా అనుభవమౌతున్నావు.

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

జ్ఞానము లేక నీ యాచదైన్యము బాప
జ్ఞానము దెల్పిబ్రో వరుణాచలా

తానేను తానను తత్త్వమిద్దానిని
తానుగా జూపింతు వరుణాచలా

# 4

ఓ అరుణాచలా! హృదయంలో సత్తా చేతనల రూపంగా వెలుగుతున్న నిన్ను విస్మరించి భగవంతుని కొరకు, బయట వెతకటం వెర్రితనం! ఇది సూర్యుణ్ణి దీపంతో వెతికినట్లుగా వుంటుంది. నీవు సత్తా చేతనల రూపంగా వున్నావన్న పరమ సత్యాన్ని, సర్వులకు విశదపరచడానికి కరుణతో వివిధ మతాలతో, వివిధ నామ రూపాలతో, నిన్ను నీవు ప్రకటించుకుంటున్నావు. అయినా మనుష్యులు నిన్ను తెలుసుకోలేక పోతున్నారు. ఔను, నిజం, ఉజ్జ్వలంగా వెలుగుతున్న సూర్యుణ్ణి చూడలేనివారు అంధులు కారా. జ్యోతిర్మయుడవైన ఓ అరుణాచలా! మహితాత్ముడా, ఏకమేవా, అద్వితీయమైన నీవు నాలో నిలిచి, నా స్వరూపంగా ప్రకాశించు!

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

సత్య జ్ఞానములేని యాజన్మ ఫలమేమి
యొప్పగ రావేల యరుణాచలా !

శుద్ధ వాఙ్మనయుతులం దోచునీనిజా
హంత గల్పి ననుబ్రోవరుణాచలా !

## 5

కరుణతో, కాంతితో జ్వలిస్తున్న ఓ అరుణా చలా! నీవు తప్ప మరెవరున్నారు? మణిహారంలో సూత్రం మాదిరి వేరు వేరుగా కనబడుతున్న సకల జీవుల హృదయాంతరాళంలోను నీవే అంతర్యామిగా వుండి వెలుగుతున్నావు. వజ్రాన్ని సానపట్టినట్టు ధృడమైన సంకల్పంతో మనస్సును వరిపిడి పడితే నీ అనుగ్రహ కాంతి కెంపు మాదిరి ఉజ్వలంగా ప్రకాశిస్తుంది. ఆ వెలుగు ముందు ఏ బాహ్య వస్తువులు ఆలోచలనలు వ్యామోహాలు నిలువలేవు. కెమేరాలోని ఫిలింపై సూర్య కాంతి పడిన తర్వాత దానిపైన బొమ్మలు పడతాయా?

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

దైవమనుచు నిన్ను దరిజేరగా నన్ను
పూర్ణనాశ మొనర్చి తరుణాచలా!
నీవు నేనణుగ నిత్యానంద మయముగ
నిలుచుస్థితి కరుణింపరుణాచలా!

## 6

ఓ అరుణాచలా, నీవు ఒక్కడవే అంతటా నిండి వుండి ప్రతివారి హృదయంలోను అహం జ్యోతిగా వెలుగు తున్నావు. నీలో అద్భుతమైన మహాశక్తి వుంది. నీవు లేకుండా లేనే లేదు. హృదయం నుండి - ప్రారబ్దం వలన ఏర్పడిన వృత్తులనే నీడలు కలిగిన మనస్సు (ఫిలిం) తలెత్తుతోంది. ఈ మనస్సుపైన నీకాంతి పడగానే ఈ వృత్తులన్నీ మనః ప్రపంచంగా సాక్షాత్కరిస్తున్నాయి. ఆ తర్వాత ఇవే బాహ్యేంద్రియాలనే భూతద్దాల ద్వారా అనంతమైన సృష్టిగా సినిమాలో బొమ్మల మాదిరి. ప్రత్యక్షమౌతున్నాయి. దృశ్యం కానీ, అదృశ్యంకానీ నీవు లేకుండా అవి లేవు. ఓ అనుగ్రహచంద్ర అరుణాచలా !

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

చూచి చింతించి మేనుందాకి పక్వము
చేసి నీ వేలిబ్రో వరుణాచలా !
అల్పజ్ఞానమదేది సుజ్ఞాన మేదయా
ఐక్యమంద కరుణింపరుణాచలా !

## 7

నేను (మిథ్యా నేను) ఉన్నప్పుడే ఇతర తలంపులు వుంటాయి. కనుక, తలంపు పుట్టగానే ఈ తలంపు ఎవరికి? అని ప్రశ్నించుకోవాలి నాకు అని జవాబు.

వెంటనే అంతర్ముఖ దృష్టితో ఈ నేను ఎక్కడ నుండి పుట్టుకు వస్తుందో లోపలికి మునిగి అన్వేషించాలి. ఇట్లా అన్వేషించగా మనస్సుకు పీఠమైన హృదయంలోనికి చేరి అక్కడ ఏకచ్ఛత్రాధిపతిగా వెలుగుతున్న సకలేశ్వరుడితో ఒకటైపోతాయి.

ఓహో పరమాద్భుతం ! ఈ హృత్ పీఠం పైన కరుణా సముద్రుడు అరుణాచలేశ్వరుడు అహం - అహం (నేను-నేను) అంటూ అచలతాడవం చేస్తున్నాడు.

ఇక్కడ నీవు నేను, బయట లోపల, తప్పు ఒప్పు, చావు పుట్టుక భేదములతో మహా స్వప్నం కరిగి పోతుంది.

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

పేరు దలపగనే పట్టిలాగితివి నీ
మహిమ కనుదురెవ రరుణాచలా !

వేదాంతమున వేరులేక వెలింగెడు
వేదపదమ బ్రోవు మరుణాచలా !

8

ఓ కరుణాపూర్ణసుదాబ్దీ! సముద్రం నుండి నీరు ఆవిరై ఆకాశానికి తరలి(వెళ్లి) మేఘాలుగామారి భూమిమీద వర్షించి ప్రవాహం సముద్రంలో కలిసిపోతుంది. ఈనీరు తన మూలమైన సముద్రంలో కలిసి పోవటాన్ని ఏ అవరోధాలు నిరోధించలేవు అదే మాదిరి నీనుండి తలెత్తిన జీవుడు నిన్ను చేరకుండా వుండలేడు. మధ్యలో ఎక్కడెక్కడో ఎన్నెన్ని వంకర్లు తిరిగినా నిన్నుచేరి తీరతాడు. పక్షి ఆకాశపు అంచులకు దూసుకుపోయి విశృంఖలంగా విహరించినా, ఆకాశంలో నిలవటానికి దానికి శాంతి స్థానంలేదు. అదేమాదిరి జీవుడు వచ్చిన దారి వెంటే తిరోగమించి మూలమైన నీలో చేరి పూర్ణంగా కలిసిపోతాడు ఓ అరుణాచలా !

---

అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణాచలా !

ప్రేమతో నీనామమాలించు భక్తభక్తుల
భక్తుగా బ్రోవు మరుణాచలా !

మాలను దయచేసి యరుణాచలరమణ
నామాల దాల్చిబ్రో వరుణాచలా !

ఓం

నమోభగవతే శ్రీ నాన్న గురుదేవాయ నమః



**సద్గురు శ్రీ నాన్నగారు**

సద్గురువు శ్రీనాన్నగారు కారణజన్ములు. వారు గతజన్మస్మృతులను తెలుపుతూ అరుణాచల అనుబందాన్ని బ్రాహ్మణకుటుంబంలో జన్మించినది తెలిపియున్నారు. ఈ జన్మలో చిన్న తనంనుండి సత్వగుణంతో, శాంతంగా ఉంటూ, దాన ధర్మాలతో నిష్కామకర్మలో జీవిస్తూ ఉండగా 1957 సం॥లో స్వప్నంలో భగవాన్ దర్శనమిచ్చి ప్రేమతో మూడుసార్లు పైకి ఎత్తి ముద్దుపెట్టు కొంటూ ప్రస్తుతానికి ఇది సరిపోతుంది అని ఆశ్వీరదించారు. శ్రీ నాన్నగారు 1959 సం॥ జనవరిలో రమణాశ్రమాన్ని దర్శించిన నాటి నుండి భగవాన్ భోదలను పల్లెలు, పట్నాలకు వెళుతూ అలుపూ ఆయాసంలేకుండా ప్రచారం చేస్తున్నారు. 1983 సం॥లో అరుణాచలంలో భగవాన్ శ్రీ నాన్నగారిని కృతార్దుడను చేసినాటినుండి భక్తులకు వారి ద్వారా భౌతిక ఆధ్యాత్మిక సహాయం అందుతున్నది ఆభోదనలోని ఆణిముత్యాలను కొన్ని ఇందు పొందు పరుస్తున్నాను.

నమో భగవతే శ్రీరమణాయ అరుణాచల
సద్గురు శ్రీనాన్నగారి సూక్తులు

1) శ్రీ కృష్ణుడు స్వయంగా భగవంతుడు ఆయన గీత చెప్పాడు కాబట్టి దానిని భగవద్గీత అంటారు. కృష్ణుడు పూర్ణావతారం మరియు జగద్గురువు ప్రపంచములో పుస్తకానికి పుట్టినరోజు జరిగేది భగవద్గీతకే అది గీతాజయంతి. అది గీత యొక్క వైభవం గొప్పదనం. అన్ని మత గ్రంథముల సారము భగవద్గీత. భగవద్గీత ఉపదేశ గ్రంథము మనము దానిని అధ్యయనం చేసి అర్థం చేసుకొని ఆచరిస్తే మనకు మోక్షం వస్తుంది. భగవద్గీత మనకు తల్లి వంటిది. మన మనస్సుకు ఎన్ని రకాల సందేహాలు వస్తాయో అన్నింటికి గీతలో సమాదానాలు ఉన్నాయి. మన జీవితాన్ని ఎలా సమన్వయం చేసుకోవాలి, ఈశ్వరునితో అనుబంధం ఎలా ఉండాలి, మన ప్రవర్తనను ఎలా నియమించుకోవాలి, సమాజంలో మన అనుబంధం ఎలా ఉండాలి ఇలాంటి విషయాలు అనేకము గీతలో చెప్పాడు భగవంతుడు భగవద్గీత మనం చదవటం, ఇతరుల చేత చదివించడం దానిని ప్రచారము చేయటం ఇవి అన్నీ పుణ్యప్రదములు. ఇది అంతా జ్ఞానయజ్ఞనము లోనికి వస్తుంది. మనరాత బాగుంటే గీత చేతికి వస్తుంది.

భగవద్గీత మనకు చక్కగా అర్థము అయితే అలా చాలా స్పీడుగా వెళ్ళి ధర్మాన్ని ఆచరించి మోక్షాన్ని పొందవచ్చును. భగవద్గీత నామమే మనలను ప్రకృతి గుణాలనుండి విడుదల చేస్తుంది.

2) గుడికి వెళ్ళి దైవ దర్శనం చేయటం వలన మనస్సు చల్ల బడుతుంది. మనస్సుకు లోచూపు కలుగుతుంది. వారానికి ఒకసారి గుడికి వెళ్తూ ఉండు. అధ్యయనం మానకు శ్రవణం విడిచి పెట్టకు శారీరక, మానసిక ఆరోగ్యములు బాగున్నప్పుడు భగవంతున్ని స్మరించుకుంటూ ఉంటే మరణ

సమయంలో కుడా ఆస్మరణనీకు ఉంటుంది. ఉపాసన వలన మనస్సు స్వాధీనంలో ఉంటుంది. పరమేశ్వరుని రూపాన్ని ధ్యానించటం నామాన్ని స్మరించటం వలన ఇంద్రియములు, మనస్సు స్వాధీనంలోనికి వస్తాయి.

3) నీవు భగవంతుని నామాన్ని ఆశ్రయిస్తే భక్తితో నామంచేస్తూ ఉంటే నీకు ఎంత దుఃఖం ఉన్నా ఎంత కష్టం ఉన్నా అది అంతా సుఖంగా, శాంతంగా మారిపోతుంది. భగవంతుని ఉపాసన చేయటం వలన మనోనిగ్రహం కలుగుతుంది. అప్పుడు మనస్సుకు అంతర్దృష్టి కలుగుతుంది. అంతర్దృష్టి కలిగిన మనస్సుకు ఆత్మ జ్ఞానం కలుగుతుంది. మనకు ఈశ్వరుని మీద పరిపూర్ణమైన విశ్వాసం ఉంటే మనకు దుఃఖం రాదు. పవిత్రమైన నామాన్ని స్మరించినపుడు మీకు తెలియకుండా మీలోని లోపాలు రాలి పోతాయి.

నీవు భగవంతుని నామాన్ని స్మరించిన మత్తువస్తుంది. హరినామ స్మరణ వలన వచ్చే మత్తు నిన్ను బంధంనుండి విడుదల చేసి మోక్షాన్ని ఇస్తుంది. నీవు భగవంతుడి నామం ప్రీతితో, భక్తితో, శ్రద్ధతో హృదయ పూర్వకంగా చేస్తే ఆనామం వలననే మనం తరిస్తాము. భగవంతుని యందు భక్తి కలిగి ఆయనను స్మరిస్తూ ఆయనను ధ్యానిస్తూ ఆయన పాదాలను ఆశ్రయిస్తే అన్నింటి నుండి బయటపడతాము.

4) మనహృదయంలో ఒక సత్యం ఉంది ఉన్నది ఉన్నట్లుగా దానిని గ్రహిస్తే అది జ్ఞానం హృదయంలో ఉన్న ఆనందం ముందు శాంతి ముందు వైకుంఠములో ఉన్న ఆనందం ఏపాటిది. ప్రపంచములోని విషయం మీద మీకు ఆకర్షణ కలుగకపోతే వెంటనే మీ మనస్సు వెళ్ళి హృదయ గుహలో ఉంటుంది. విషయచింతన తగ్గించుకుంటూ ఆత్మచింతన చేసేకొలది నీకు బుద్ధి సూక్ష్మత వస్తే నీవు లోపలకు వెళ్ళగలవు.

5) భగవంతుడు మనకు కేటాయించిన పనిని త్రికరణ శుద్ధిగా హృదయ పూర్వకంగా ఫలాపేక్ష లేకుండా చేస్తే మనకు పవిత్రత వస్తుంది. మీరు మంచి పనులుచేస్తూ ఉంటే ఈశ్వరుని పట్ల భక్తి కలిగి ఉంటే మనస్సుకు శాంతి కలుగుతుంది. సత్కర్మలు చేసినవారికి మాత్రమే చిత్తము సంస్కరింప బడుతుంది. సంతోషము కలుగుతుంది. భగవంతుని ఆరాధించగా, ఆరాధించగా ఆయన ఏమి చేస్తాడు అంటే ఏదోషం వలన ఏ బలహీనతవలన నీవు లోపల ఉన్న వస్తువు తాలూకు అనుభవాన్ని పొందలేక పోతున్నావో ఆ ఆటంకాలను కుదిపివేసి వాటిలో నుండి బయటకు రావటానికి నీకు శక్తిని ఇచ్చి వాటిలో నుండి విడుదల చేస్తాడు. వాడు భగవంతుడు.

6) దేహము నేను అనే భావన వదిలిపెట్టి లోపల ఉన్న చైతన్య ప్రవాహములో కలిసిపోతే నీకు ఎటుచూచినా అనందమే, ఎటుచూచినా సుఖమే, ఎటు చూచినా శాంతే, మన తలంపు నుండి వాసనల నుండి మనము విడుదల పొందితే ఈ క్షణం లోనే మనకు నిర్వాణసుఖం పూర్ణ సుఖం మన చేతికి అందుతుంది. ఓర్పు, సహనం లేని వారికి మనస్సుకు అంతర్ దృష్టి కలుగక పోతే ఆత్మజ్ఞానం కలుగదు. ఆత్మజ్ఞానము లేని వారు సుఖి కాలేరు. పునర్జన్మ నుండి విడుదలపొందలేరు.

7). ధర్మాన్ని ఆచరించటం వలన మనము చేయగలిగిన మంచి ఇతరులకు చేయటం వలన మనము పవిత్రులమవుతాము. మనము పవిత్రుల మైతే లోపల ఉన్న పవిత్రమైన వస్తువు మనకు వ్యక్తమవుతుంది. ఆహార నియమం ముఖ్యం. ఆహార నియమము వలన ఇంద్రియ నిగ్రహం వస్తుంది. ఇంద్రియ నిగ్రహం వలన మనోనిగ్రహము కలుగుతుంది. ఆహార శుద్ధి వలన అంతఃకరణ శుద్ది కలుగుతుంది. మన జీవితంలో సంతోషం

వచ్చినా దుఃఖం వచ్చినా ఈ రెండింటిని ఎవరైతే సమానంగా అనుభవిస్తారో ఈ ఓర్పు నేర్పు సహనం ఎవరికైతే ఉన్నాయో వారికి మోక్షమార్గము కనిపిస్తుంది.

8). యజ్ఞ, దాన, తపస్సుల వలన మనము పవిత్రులవుతాము. యజ్ఞం అంటే స్వార్థం లేకుండా పనిచేయటం. దానం అంటే ఇతరుల సుఖం కోసం పనిచేయటం, తపస్సు అంటే మనస్సును, శరీరాన్ని శిక్షించటం. మనస్సు ఉంటే రియాక్షను ఉంటుంది. మనస్సు నశించిన వారికి రియాక్షను ఉండదు. నీదేహం ఎక్కడ ఉన్నా జ్ఞానితో మానసిక అనుబంధం వలన మనస్సు పవిత్రమవుతుంది. సత్పురుషులను మహర్షులను మహాత్ములను ఆరాధించటం వలన భౌతిక సంపదలేకాదు మోక్షంకూడా వస్తుంది. ప్రతి జ్ఞాని దయ కలిగి ఉంటారు. జ్ఞాని మంచివారి పట్ల ఆప్యాయంగా ఉంటాడు. జ్ఞానికి సంకల్పాలు ఏమీ ఉండవు. జ్ఞాని ఏదిచేసినా ఇతరుల కోసమే చేస్తాడు. త్యాగం అంటే మన మనస్సుకు బాగా ఇష్టమైనది. జ్ఞానం పొందటానికి అడ్డువచ్చేది విడిచి పెట్టటం జ్ఞానం శరీరం, మాట, మనస్సు వీటిని మనం బాగుగా ఉపయోగించుకొంటూ ఉంటే నెమ్మదిగా సహజంగా ఆత్మ జ్ఞానం కలుగుతుంది.

9). తల్లిని, తండ్రిని, గురువును, అతిథిని గౌరవించు. ఇది కూడా సాదనలో ఒక భాగము అనుభవాలనుండి పాఠాలు నేర్చుకొంటే మనస్సుకు అంతర్‌దృష్టి కలుగుతుంది. మనం కాలాన్ని సద్వినియోగంచేసుకోవాలి. కాలం యొక్క విలువ తెలిసినపుడే మనము కాలాన్ని గౌరవిస్తాము. కాలాన్ని గౌరవిస్తే భగవంతుని గౌరవించినట్లే. నీమనస్సులో అన్ని హెచ్చు తగ్గులను సమానం చెయ్యాలి. అప్పుడు ఆత్మ జ్ఞానం కలుగుతుంది.

10). జీవుడు రెండు పొరపాట్లు చేస్తున్నాడు. 1. దేహము వాడు కాకపోయినా ఈ దేహము నేను ఈ దేహమునేను అని చనిపోయే వరకు అదే గోల... 2. లోకంలో సుఖం లేకపోయినా ఏ జన్మకు ఆజన్మ సుఖంకోసం లోకంలో వెతుకొంటున్నాము. వస్తువు నీ హృదంలో ఉంది. ఆ వస్తువు గురించి హృదయంలో వెతకటం మాని వేసి పుస్తకాలు చదవటమే పనిగా పెట్టుకొంటే బ్రహ్మం తెలియదు భ్రమ మిగులుతుంది.

11). ఆహార విషయములోను, మాటల విషయములోను, నిద్ర విషయములోను, వ్యవహారిక విషయంలోను జాగ్రత్తగా ఉండాలి. యుక్తంగా సమానంగా ఉండాలి. అప్పుడు నీకు సమానబుద్ధి కలుగుతుంది. నియమములు అనేకం ఉన్నాయి. అన్నింటికంటె ఆహార నియమము ఉత్తమ మైనది.

12). సాధారణంగా మనల్ని ప్రేమించే వారిని మనం తిరిగి ప్రేమిస్తాము మనల్ని ద్వేషించేవారిని తిరిగి ద్వేషిస్తాము. ఇటువంటి వారిని మోక్షం లోనికి తీసుకోడు పునర్జన్మలకు పంపేస్తాడు. ఇతరులు మనలను గౌరవిస్తే ఒక రకంగా ఉంటాము. అగౌరవపరిచినపుడు ఒక రకంగా ఉంటాము. ఆ భేదము కనుక వస్తూ ఉంటే మనకు ఆధ్యాత్మిక పురోభివృద్ధిలేదు. ఆత్మ జ్ఞానం కలుగదు. మనచూట్టూ అనేక రకాలైన వికారములు ఉన్న మనుష్యులు ఉంటే వారి మధ్య మనము నిర్వికారంగా ఉండగలిగితే అక్కడ ఉంది సాధన యొక్క వైభవం మనము ఉండ గలిగితే ఈ జన్మలోనే మనకు మోక్షాన్ని ప్రసాదిస్తాడు.

13. ఈశ్వరుడు జీవులను వారి ప్రారబ్ధము ననుసరించి ఆడిస్తున్నాడు. ఎవరెంత యత్నించినా జరుగరానిది జరుగనే జరుగదు. ఎవరెంత నిరోధించినా జరుగవలసినది జరిగే తీరును. ఈశ్వరుడు పట్ల పరిపూర్ణ

మైన విశ్వాసం ఉన్నప్పటికి మనస్సు నశిస్తుంది. ఈశ్వరుడి పట్ల భక్తి కలిగి ఉండటం ఆయన నామాన్ని నిరంతరంస్మరించటం వలన ఆయన పాదాలను ఆశ్రయించటం వలన కూడా మనోనాశనమవుతుంది. ఈశ్వరుడి పట్ల పరిపూర్ణమైన విశ్వాసం ఉంటే భయంకూడా అణిగిపోతుంది. దేహభావనలో నుండి కోరిక కోపం భయం వస్తాయి ఆత్మ భావనలో కోరిక లేదు, భయంలేదు.

14). మనము ఈశ్వరుడి పట్ల ప్రేమ ఉంటే, భక్తి ఉంటే చాలా సమస్యలు పరిష్కారం అయిపోతాయి. జపంచేసి ధ్యానం చేసి మనము ఏ బలహీనతుల తొలగించు కోవాలను కుంటున్నామో ఈశ్వరుని పాదాల యందు భక్తి కలిగి ఉండటం వలన మనకు తెలియకుండానే ఆ బలహీనతలు అన్ని పోతాయి అంటే ఈశ్వరుని యందు భక్తి కలిగి ఉంటే ఆయనను ప్రేమిస్తూ ఉంటే మనకు తెలియ కుండానే జపఫలితం, ధ్యాన ఫలితం వచ్చేస్తుంది. ఏవిషయం అయితే మన మనస్సును పీడిస్తున్నాయో వాటిలోనుండి మనము విడుదల పొందుతాము. మనకు పరమాత్మ పాదాల పట్ల భక్తి కుదిరింది అనుకోండి మన శరీరానికి శ్రమలేకుండా సాధనతో పనిలేకుండా మనస్సు అణిగిపోతుంది. మీరు ఈశ్వరుడి పట్ల భక్తిని విడిచిపెట్టవద్దు. భక్తిలేకుండా వివేకం, విచక్షణ జ్ఞానం రాదు.

15) మీకు ఏ దేవుడు ఇష్టమయితే ఆరూపాన్ని ధ్యానం చేసుకోండి, ఆ నామాన్ని స్మరించుకోండి దానివలన ఇంద్రియ నిగ్రహం వస్తుంది. మనో నిగ్రహం వస్తుంది. మన నామ రూపాలకు దూరమవుతాము. అజ్ఞానానికి దూరమవుతాము. మనం ధ్యానం చేయగా చేయగా చివరకు ధ్యానం చేసేవాడు సున్న అవ్వాలి. మనం ఎవరిగురించి ధ్యానం చేస్తున్నామో వారి స్వరూపం మనం పొందాలి. అది ధ్యానం యొక్క ప్రయోజనం. జపం

యొక్క ప్రయోజనం ఏమిటి అంటే ఇతర తలంపులు రాకుండా జపం మనల్ని కాపాడుతుంది.

16). నంది చూపు ఈశ్వరుడు వైపుకు ఎలా ఉంటుందో అలాగ మన చూపు ఎల్లప్పుడూ ఈశ్వరుడు మీద ఉండాలి ఈశ్వరుని పొందటానికి ప్రాణ సత్వశక్తులు వినియోగించాలి. మన యుక్తి, శక్తి అన్నీ అటే ప్రవహిస్తు ఉండాలి. ప్రయత్నం, సహనం ఈ రెండింటి వలన నీకు విజయం కలుగుతుంది. సత్పురుషులతో సహవాసం చేయుటం వలన భగవదనుభవం పొందటానికి ప్రయత్నం చేయాలనే బుద్ధి మనకు కలుగుతుంది. ఒక మహాత్ముడి సన్నిధిలో కూర్చుంటే ఆయన పొందినది తెలియక పోయినా మనం కూడా పొందాలనే జిజ్ఞాస కలుగుతుంది.

17). మీ డబ్బున్ను ఎంత రహస్యంగా ఉంచుకొంటున్నారో, మీ ఇంట్లో ఉన్న బంగారాన్ని ఎంత రహస్యంగా ఉంచుకొంటున్నారో అలాగే మీ భక్తిని రహస్యంగా ఉంచుకోండి. ఈ విషయంలో మీరు నటించటం కూడా నేర్చుకోండి. సముద్రం ఎంత నిండుగా ఉంటుందో గురువు ప్రేమ అంత నిండుగా ఉంటుంది. కనీసం గురువు యొక్క ప్రేమనీకు అర్థమయినా మోక్షం వస్తుంది. గురువు దయచాలు, ఆయన చూపుచాలు మీకు శాంతి రావటానికి మీ సాధనలో మీరు ఉండండి. మీ గమ్యాన్ని మర్చిపోవద్దు. పరమాత్మ పాదాలను విడిచి పెట్టవద్దు.

18). మన హృదయంలో నిర్మలత్వంలేక రకరకాల క్షేత్రాలకు తిరుగుతాము. ఏస్థానంలో ఉండాలో అక్కడ ఉండలేక అక్కడికి ఇక్కడికి తిరుగుతాము. పవిత్రమైన తీర్థం నీహృదయంలోనే ఉంది. అది అందక ఎక్కడికో వెళ్ళి మునిగి వస్తూ ఉంటాము.

19). జ్ఞాని పాదధూళిని నుదుట రుద్దిన మనస్సు నిర్మల మవుతుంది. జీవితం ఆనంద మయమవుతుంది. యమ భయ బంధంతొలగుతుంది. జనన మరణములుతొలగుతాయి. పాపం పరిహారమవుతుంది. జీవన్ముక్తి కలుగుతుంది.

20). ప్రతి క్షణం ఈ దేహమునకు ఇదే తుది ఘడియ అని భావించుచూ ఉండండి. దాని వలన అహము కరిగి పోయి స్వస్థితిలో సులువుగా లీనమై పోగలము.

శ్రీ రమణార్పణ మస్తు.

ఓం శంభో

శివ శివ, శివ శివ, శివ శివ

నారాయణ, నారాయణ, నారాయణ

అరుణాచల శివ, అరుణాచల శివ

అరుణాచల శివ, అరుణాచలా

ఓం నమో భగవతే శ్రీ నాన్న గురుదేవాయ నమః




గొట్టుముక్కల రామకృష్ణంరాజు, భీమవరం

శ్రీ గురుదత్త జయ గురుదత్త



ఓం

శ్రీ గణేశాయ నమః

శ్రీ సరస్వత్యై నమః

శ్రీ పాదవల్లభ నరసింహ సరస్వతి

శ్రీ గురుదత్తాత్రేయాయ నమః

ఓం

నమో భగవతే

శ్రీ నాన్న గురుదేవాయ నమః



సద్గురు శ్రీ నాన్నగారు